


శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**నేపథ్యం: కష్టాలు అనుగ్రహానికి గుర్తు**

సంపుటి: 02 సంచిక:2
26-Augest-2018

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా భోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు భోదించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/Milarepa_Foreword.mp3

శ్రీ సార్ శ్రీ సద్గురు మిలరేపా గారి పుస్తకం లో మాస్టారు వ్రాసిన "ముందు మాట" ను వివరిస్తూ సద్గురుని సంపూర్ణం గా విశ్వసించి, నిరంతరం గుర్తుంచుకొని వారికీ సంతృప్తిగా జీవించటం ఎలానో తెలుపుతున్నారు. జీవులందరూ కోరుకునే ట్లు శాశ్వతంగా దుఃఖము, అసంతృప్తి లేకుండా జీవించ గలుగుటకు అలా జీవించిన పుర్ణులైన మహాత్ముల సాంగత్యం, సేవించటం ఎలా సాధించాలో శ్రీ సార్ మాటల్లో విందామా ?

**ఏక ఏవ పరో భందుర్ విషమే సముపస్థితె ! గురోః సకల ధర్మాత్మా తస్మై శ్రీ గురవే నమః .**

**సార్ సందేశం : అసలు బాబాను నీవు పట్టుకున్నావని అనుకుంటున్నావు గాని పట్టుకోవడమంటే హారతులు, సత్ సంగాలు మాత్రమేనా ? కష్టాల లో మనసు బాధ పడకుండా ఈ కష్టాల ద్వారా మన గత కర్మలు కడిగేస్తునారు అని తలచి నిశ్చింతగా ఉండటమే ! సర్వస్య శరణాగతి చేసి మనసులో బాధ లేకుండా ఉండటం నేర్చుకోండి. కష్టాలలో ను, సుఖాలలోను సములై సర్వత్రా భగవంతుణ్ణి చూడాలనే భగవత్ గీతాది గ్రంధాలన్నీ చెప్పేది.**


## కష్టాలు అనుగ్రహానికి గుర్తు ! (ఎప్పుడు ?)

" కష్టాలు అను గ్రహానికి గుర్తు" ఇది అవధుతలీల లో భరద్వాజ మాష్టారు మాట " కష్టాలలో ధైర్యము " " కష్టము లందు ఓర్పు " ఇవి శ్రీ సుబ్బరామయ్య సార్ చెప్పిన మాటలు.

కాని మన వ్యక్తి గత జీవనంలో కష్టాలు, మనకు అయిష్టమైన పరిస్థితులు, ఇబ్బందులు కలిగినప్పుడు కగ్గుతున్నప్పుడు మన అలా ఉండ గలుగుతున్నామా?. అది సాయినాధుని లేదా స్వామి అనుగ్రహం అని గురువ్వనుగ్రహమని (సంతోషకరమైనవి జరిగినప్పుడు, సుఖాలలోను ఉన్నట్లు) మానసిక అలజడి లేకుండా ఉండ గల్గుతున్నామా? ఓర్పుగా ఉండి మన బాధతో ఇతరులకు కూడా అశాంతి కల్గించకుండా ఉండటం కానీ, లేక ధైర్యంగా మన మనస్సు భగవంతును పై నిలపడం, మన కర్తవ్యం లో లోటు పాట్లు లేకుండా చేయ గలగటం చేస్తున్నామా? ఈ విషయాలు ఎవరకి వారి మే ఆలోచించు కొని ముందుకు సాగుదాం. సామాన్యంగా మనం అలా ఉండలేము అన్నది ప్రత్యక్ష అనుభవమే. కాదా ?



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

"కష్టాలు అనుగ్రహానికి గుర్తు" అని శ్రీ భరద్వాజ మాస్టర్ గారు శ్రీ సుబ్బరామయ్య గారి కి వ్రాసిన లెటర్లో ని మాట, భరోసా. ఎప్పుడు భరోసా ? కొంచం చర్చించు కొందాము.


ఎవరి అనుగ్రహానికి గుర్తు? అంటే సద్గురువు యొక్క లేదా భగవంతుని యొక్క అనుగ్రహానికి గుర్తు. మరి సామాన్యంగా మన దృష్టినుండి చూస్తే సిరిసంపదలు, మంచి ఆరోగ్యం, ఆకస్మిక లాభాలు, మంచి ఉద్యోగం మొ||వి మాత్రమే భగవంతుని కృప క్రింద అనుకుంటాము. మరి కష్టాలు అనుగ్రహం ఎలా అవుతాయి? ఈ విషయాన్ని కొంచం విపులంగా వివరించు కుందామా !

కష్టాలంటే ఏమిటి? తన యొక్క, తన చుట్టు ఉన్న వారి అనారోగ్యము, నిరుద్యోగం, ఉద్యోగం వచ్చినా తక్కువ జీతం రావటం లేదా సహ ఉద్యోగులు మనల్ని పట్టించుకోక పోవటం, వివాహం కాక పోవటం, వివాహం అయినా బిడ్డలు పుట్టక పోవటం, బిడ్డలు పుట్టినా వారికి చదువు రాకపోవటం, అనారోగ్యం పాలవటం అంతేగాక వారికి పైన చెప్పిన కష్టాలు పునరావృతం అవటం.

మన లోని చాలా మంది ఈ కష్టాలను తొలగించు కోవటానికి చాలా మార్గాలు అవలంబిస్తాము. అనార్యోగ్య విషయంపై అనేక డాక్టర్లను సంప్రదిస్తాము, అనేక కంపెనీలలో ఉద్యోగ ప్రయత్నాలు చేస్తాము, పిల్లలను ఎంతో ధనం వెచ్చించి అయినా మంచి మంచి స్కూళ్ళలో చెర్పిస్తాము. చెడ్డ దారిలో కి వెళ్ళతారని అనేక కట్టు దిట్టలు చేస్తాము........ ఇవన్ని చేసినా "మనం అనుకున్న విధంగా జీవితం (ఏమనుకుంటున్నమో మనమే ఆలోచించని జీవితం ?)" రాలేదు కాబట్టి పైన చెప్పిన వాటిని కష్టాలు అంటాము. అంటే మనమెన్ని ప్రయత్నాలు చేసిన ఉన్న పరిస్థితులు మనకు భాధను కలిగిస్తున్నాయి.

ఈ విషయం అనిపించక (అర్ధంకాక) ప్రపంచంలో అన్ని కష్టాలు మన కే వచ్చినట్లు బాధ పడుతుంటాము. అంతేకాక నాకే ఎందుకు కష్టాలు భగవంతుడు పెట్టడు అనుకుంటాము. అంటే ఒక రకంగా మన మనస్సుకి భగవంతుడు (అంటే ఎవరో ఏమి అర్థం కాకపోయినా)ఉన్నాడని, అదే మన పాలిట కక్ష పెట్టి ఉందని భావిస్తాము. ఒక్కొక్క రకమైన కష్టానికి ఒక్కక్క మందు లాగా ఆదిత్యహృదయం, నవగ్రహపూజలు, వారాలప్రకారం పూజలు మొ|| చేస్తుంటాము. మనం చేసేది స్వీకరించే దైవం ఒక్కటే అన్న ఎరుక ఉంచుకోము. మన మనస్సు మనమే చంచలం చేసుకునేలా దేనికేది చేయాలి అని తెలిసి తెలియని వారిని సలహాలు, సందేశాలు అడుగుతుంటాము. ఒక్కొక్క సమస్యకు ఒక్కొక్క పరిష్కారం అని భావిస్తూ అన్నింటిలో మూలమైనవి శ్రద్ధ, విశ్వాసం, మనస్సు భగవంతుని పై లగ్నం కావటం మరుస్తాము! అన్ని కష్ట పరిస్థితులకు సర్వ ధర్మాలు మూర్తిభవించిన, సకల దేవతా స్వరూపమైన గురువునే ఆశ్రయించమని పై గురు గీతా శ్లోకం చెపుతున్నా పరిస్థితి వచ్చినప్పుడు దాట వేస్తాము. శ్రీ భరద్వాజ మాస్టారు, శ్రీ సాయి చెప్పినట్లు "ప్రతి విషయానికి గురువు పై ఆధారపడు" అన్న విషయం విన్నా జీర్ణించు కొని ఆచరించటానికి మన ఓరిమి లేని ఆతృత, వెంటనే లేదా సులభం గా బయటపడాలనే తోదరపాటు అడ్డు వస్తుంది. సారాంశం ఏమంటే ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఒక్కొక్క రకమైన కష్టానికి, సమస్యకు ఒక్కక్క ఒక్కొక్క దేవతా పూజలు మొ||, ఒక్కొక్క పరిష్కారం గా భావించి చేస్తున్నా, పైగా మనం ఎన్నో పారాయణుల, మరిన్ని ప్రదక్షిణలు చేస్తూ గురువు ను ఆశ్రయించాము అనుకుంటూ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఉన్నా, ఎన్నో దానధర్మాలు చేసినా, అందరితో మంచిగా ఉన్నా, ఈ కష్టాలు పోవట్లేదే అని వాపోతాం !! మన కి మనం భగవంతుని మీద బాగా విశ్వాసం ఉన్నవారి లాగా అపోహ పడుతుంటము.

మనం ఇంత ఇబ్బందులుగా ఉంటే అనుగ్రహం ఎలా అవుతుంది?

మన కి తెలిసినా తెలియకున్నా మన వైపు నుంచి చూస్తే మన ప్రయత్నాలకన్నా ఏదో గొప్ప శక్తి, లేదా కారణం వలన ఇబ్బందులు వస్తున్నాయని అనుకుంటాము. అంటే మన తెలివితేటల వలన ఫలితలు రావట్లేదని తెలుస్తుంది. మన యొక్క దృష్టిలో ఈ రోజు దాచుకున్న డబ్బు రాబోయే కాలంలో మన కి అండగా ఉంటుందని విశ్వసించి ఈ రోజు శ్రమతో డబ్బు కూడబెడతాము. కొన్ని సంవత్సరాల తరువాత మన కి కావలిసిన డబ్బు లేదంటే గతంలో మన చేయవలసిన ప్రయత్నం చేయలేదని నమ్ముతాము. దానిని జీర్ణించు కోలేక ప్రక్క వారి మీద అక్కసు వెళ్ళ చేస్తాము. కానీ మనం గతంలో చేసిన పనుల ఫలితాలను (మనకు ఇబ్బందికర పరిస్థితులను) అనుభవిస్తూ వాటి నుండి విముక్తులవు తామన్నమాట విస్వసించము, గుర్తించము. ఈ విషయంలో నిబ్బరంగా ఉండటానికి కావలసిన మనోభావాన్ని వెళ్ళడిస్తూ పెద్దలు "బ్యాంకులో అప్పు తీసుకున్న ప్పుడు సంతోషంగా ఉండి ఇప్పుడు వడ్డీ కడుతుంటే ఏడవట మెందుకు ?" అన్నది స్పృహలో ఉండదు. అలా ఉండాలంటే మన మనసు ఎన్నో అనవసర విషయాలతో “చెత్త కుండి లా” తాయారు కాకూడదని మాస్టారు “సాయి ప్రభోదామృతంలో” నూ, తీవ్ర ప్రయత్నం తో ఉత్తమ సంస్కారాలు, పుణ్యము, అవగాహన నిరంతర ఎరుక ఆర్జించిన వారికే త్రుటి లో (త్వరగా) అంతరంగ మార్పు వస్తుంది అని “పిచ్చమ్మ తల్లి, శ్రీ రంగాన్న బాబుగారు ఉదాహరణలతో “మాష్టారి ప్రవచనాలలో చెప్పినది”, మార్గమని తెలిసిన మన తపన ననుసరించే ఆచరణ చేస్తాము. మరి మనకు మార్గమేమి ?


ఏ పరిస్థితి అయినా కష్టము, ఇబ్బంది అనిపించేటప్పుడు మార్పు కోసం ప్రయత్నం చేయడం సహజం. అలాంటి కష్టాలలో మనం శ్రీ సాయిని, భగవంతుని, గురువును ఆశ్రయించే విధానం గూర్చి, బయటపడుటకు చేయవలసిన మార్గం గూర్చి శ్రీ మాష్టారు సుబ్బమాంబ గారి letter లో ఇలా వ్రాస్తారు.

"మీ ప్రయత్నం కావాలి, ప్రతి అవకాసాన్ని బాబా పిలుపుగా భవించియత్నించండి. యత్నం గానే ఆవుతాయని కాదు. యత్నించవలసిన మన పూర్వ ఖర్మను నివారించు కొనుటకే" అని. శ్రీ మాష్టారే మనకు అటువంటి సమయాలలో ఉండ వలసిన జాగ్రత్త గూర్చి, మనం వ్యవహరించే రీతి గూర్చి “ధ్యానయోగ సర్వస్వం” లో ప్రయత్నం ఉదృతం చేసే సమయంలో "భగవత్ స్మరణ రెండో స్థానానికి, ప్రయత్నం మొదటి స్థానానికి వస్తుందనీ, తర్వాత రాగద్వేషాలు మొదటి స్థానానికి, ప్రయత్నం రెండు, భగవత్ స్మరణ ( ఆయనపై ఆధారపడుతూ చేయడం) మూడవ స్థానానికి మారుతుందని " ఈ విషయం పట్ల ఎరుక వహించి " భగవత్ స్మరణ తో చేస్తే పరిస్థితులలో అవసరమైన మార్పు స్విచ్ వేయడంలా) ఆయనే చేస్తారనే " అని చెబుతారు.

శ్రీ సార్ నాకు తెలిపిసిన మాష్టారు, మాష్టారి భోదామృతంలో శ్రీ మాష్టారి మాటగా "భగవంతుని సహాయం, ఎవరికి లభిస్తుంది, కష్టాలలో ఉన్నా, ఇబ్బందులకు వెరువక పంచ ఎగకట్టి ఎవరు శ్రమ చేస్తారో వారికి భగవంతుని సహాయం వస్తుందనీ", కానీ "నోటితో భగవంతుడు రక్షిస్తాడని చెబితే చాలదని మానశికస్మరణ ఆచరణలలో అది ప్రతిబంబించాలనీ" వ్రాస్తారు.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

అలానే అటువంటి సందర్భాలలో మనస్సు చలించకుండా, కర్మ విముఖులము కాకుండా, ఓర్పు వహించి ఉండుటకు "ఋణానుభందాన్ని విశ్వశించి గుర్తుంచుకో" మని "అవగాహన, ఓరిమి లతో కఠినమైనా కష్ట జీవితాన్ని అంగీకరించి భగవంతుడిని ప్రార్ధించటమే !" అని "మన పూర్వ ఖర్మ ఫలాలకు, భగవంతుడు అనుగ్రహించిన శిక్షణగా హృదయ పూర్వకంగా స్వీకరించి ఓరిమితో కృతజ్ఞతతో ప్రార్ధించటమే అని" శ్రీ మాస్టారు పరిప్రశ్నలో చెబుతారు.

అయితే చాలా సందర్భాలలో అసలు మనం కష్టంలో కానీ అయిష్టమైన పరిస్థితి రావడం కానీ జరిగినప్పుడు ప్రయత్నం కంటే అధికంగా అసంతృప్తి పొందటానికి ముఖ్య కారణం పొందు కొని ఉన్న మన మనోభావం అని శ్రీ మాస్టారు శ్రీ "సాయి ప్రభోధామృతం" లో వివరంగా చర్చిస్తూ ఇలా అంటారు. " కష్టాలు తొలగి, సుఖాలు కూడితే దుఖః రాజిత్యం కల్గుతుంది" సంతోషంగా, సంతృప్తిగా ఉంటుంది అని అనాలోచితంగా విశ్వసిస్తాము. అందుకై ప్రార్ధిస్తాము". అంటే మనకు చాల పరిస్థితులలో కావలసినది పరిస్థితులలో మార్పు కాదని, కానీ మన అవగాహన పెంచుకుంటూ, గుర్తుంచు కొనే మననం చేస్తూ దాన్ని సరైన విధంగా ఉపయోగించు కొకపోవటం వలనే మనకి కష్టంగా ఉంది అని గుర్తించాలి.

అంతేగాక ఈ కష్టాలలో కూడా మనకు భగవంతుని స్మరణ జరుగుతుండటం, జరిగే సానుకూలత ఉండటం, భగవంతుని కృప కాక మరేమిటి? అంటే మన కి వానిని తీసుకునే భావాన్ని మహాత్ములు (ఆచరించి) చూపిన భావంతో మెరుగుపరుచు కుంటే మన జీవితాలలో అద్భుతాలు జరుగుతాయి. మనకు అద్భుతంగా మారతాయి. శ్రీ భరద్వాజ మాష్టర్ గారు విద్యానగర్ నుండి ఒంగోలు వెళ్ళిన మొదటి 6 నెలలు మస్టర్ గారికి ఎంతో కష్టం వచ్చింది. భార్య, ఇద్దరు చిన్న బిడ్డలు ఉన్నారు. IAS qualify అయిన మాష్టారికి ఉద్యోగం లేదు. ఇల్లు గడవటమే కష్టమై పోయింది. కానీ మాస్టారు ఆ సమయంలో ఏమాత్రం తొందరఅ, అధైర్యం పడకుండా అన్ని భగవంతుడు తన మేలుకే జరుగుతున్నాయని తలచి, ఆ సమయంలో తమ సమయాన్ని భగవంతుని చింతన, మనోమధనం తొ గడుపుతూ శ్రీ సాయినాధప్రభోమృతం అనే అమృత భాండాన్ని మనకందించారు.

*****************************************************************************************

ఓం

కష్టాలు అనుగ్రహానికి గుర్తు గా నడుచుకున్న శ్రీ మాష్టారి, శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత సంఘుటనలు కొన్ని ఇచ్చట తలచు కొందాము.


<u>శ్రీ భరద్వాజ మాష్టారి జీవిత సంఘుటనలు – కష్టాలలో వారి ఆచరణ</u>

శ్రీ భరద్వాజ మాష్టారు, శ్రీ సుబ్బరామయ్య సార్ గురువు నాశ్రయించాక వారికి వచ్చిన అనేక కష్ట నష్టాల లోనూ , ఇబ్బందికర పరిస్థితుల లోను ఎలా నడుచుకున్నారో వారి జీవిత విధానం ఆచరణ ఎలా ఉండేదో ఒక్కసారి స్మరించు కుందాము.

**<u>ఆప్తుల మరణం - పూర్వ సంస్కారం -ఆత్మ పరిశోధన :</u>**



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి




శ్రీ దర్గాస్వామి

శ్రీ భరద్వాజ మాష్టారు పరిప్రశ్నలో తన వ్యక్తి గతమైన మొదటి ఘాతము తన చిన్నతనం లోనే వారి తల్లిగారు చనిపోవటం గా వివరిస్తారు. ఆ సమయంలో వారి తండ్రి గారైన శ్రీ అనంతాచార్యుల వారు బంధువు లెవ్వరి సహాయం లేకున్నా తల్లి, తండ్రి అయి పెంచారని అది తనకు మొదటి పాటం అయ్యిందని చెప్పారు. భగవంతుడు కష్టాలు లేదా ఎంత ఇబ్బందికరమైన పరిస్థితి కల్పించినా ప్రయత్న లోపం లేక ఆయన కృపలో వెలితిని వెతుకక ఆచరించే వారికి అద్భుత ఆత్మ వికాసము, ఏ పరిస్థితిలలోను విచలితులు కాని మన: పరిపాకం ఇస్తారని, బంగారం పుటం పెట్టడంలా ఆ సన్నివేశాన్ని వాడుకుంటామో లేదో అన్న ప్రవేశపరీక్ష లాంటిది అని, వారి తండ్రి గారు వారు అలానే సద్వినియోగం చేసుకోవటం వల్లే తీర్చిదిద్ద బడ్డారని చెప్పారు. అలానే వారి అన్నగారి అబ్బాయిని ఎంతగానో ప్రేమించి తనే లోకం గా జీవించే మాష్టారి ఉపనయన అమృత ఘడియలలో ఆ పసికందు మరణం శ్రీ మాష్టారి పూర్వ జన్మ సంస్కారాన్ని, ఇది వరకు దు:ఖం పోగొట్టుకోడానికి చేసిన కృషిని మేల్కొల్పింది అని వ్రాసారు. మనం దు:ఖకరమైన సంఘటనలు వచ్చినప్పుడు ఎలా తీసుకుంటా మనేది మన సంస్కారము, మానసిక పరిణితికి, ఇది వరలో చేసిన కృషిని బట్టి ఉంటాయని ఆ పరిస్థితులను అవకాశంగా మలచుకొని భగవంతుడు ఇచ్చిన అనుపానంగా, ఔషధంగా ఎంతటి ఉన్నతిని సాధించవచ్చో శ్రీ మాష్టారి ఆచరణే ప్రత్యక్ష నిదర్శనం.

**<u>ఉద్యోగం- ప్రయత్నం – విశ్వాసం</u>**

శ్రీ మాష్టారు పరిప్రశ్నలో భగవదత్తంగా వచ్చిన ఎంతటి కష్టానికైనా వెరువక ఉత్తమాచరణకై మ్రొగ్గుచూపడం వల్ల జీవితం లో సామాన్యంగా కష్టాలనబడేవి కష్టాలుగా అనిపించవని చెబుతారు. శ్రీ మాష్టారికి చదువు పూర్తయిన తరువాత ఒంగోలు చేరే నాటికి మూడు ఉద్యోగాలు మారవలసి వచ్చింది. పరిస్థితులు (లేదా వారి తృష్ణ ననుసరించి) ప్రతిసారి రాజీనామా చేయవలసి రావటం తర్వాత fresh గా experience ను లెక్కకూడా లేక చేరటం జరిగేది. ఒక సందర్భంలో మాష్టారిని ఉద్యోగంలో నుండి తొలగించగా సన్నిహితుల ప్రోద్బలం తో యాజమాన్యాన్ని తిరిగి చేర్చుకోమని కలుస్తారు. కాని అయన నివు సాయి సేవ, ప్రచారం అయినా మానై లేదా ఉద్యోగం అయినా మను అని పిడి వాదం చేస్తాడు. మాస్టారు నేను సాయి సేవ సాకుగా తీసుకోని నాఉద్యోగ ధర్మం ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు అని వివరించ చూస్తారు, కానీ వినక పోవటం తో చివరికి "నేను ఉద్యోగం (నా విధి) ఎంత నిర్దుష్టంగా చేస్తున్నానో శ్రీ సాయి మాత్రమే నిర్ణయించగలరు" అని చెప్పి వచ్చేస్తారు. ఇచ్చట శ్రీ మాష్టారి కి తన విధి నిర్వహణ పైనే కాక సాయి చూస్తున్నారన్నా విశ్వాసం ఎంతటిదో తెలుస్తుంది. తరువాత తన విధి నిర్వహణ లోపం ఏమిలేదని తనను ఆ job లో చేర్చుకోవలసినది అని శ్రీ మాష్టారు DEO కు పిటిషన్ పెట్టుకుంటారు. Open ఎంక్వయిరీ కి ముందుగా ఒక 200 పేజీలకు పైగా అప్పటి పరిస్థితులు ఎలా ఉన్నాయో, కాలేజీ యాజమాన్యానికి ఎందుకు శ్రీ మాష్టారి పై దురవగాహన కలగిందో ( శ్రీ మాష్టారు వృత్తిలో ఎలా ఉండేవారో ) వివరంగా వ్రాసి type చేయించి ఆర్థికంగా ఇబ్బందులున్న సమయంలో సైతం print చేయించి DEO కు పంపారు. మనం మన ప్రయత్నంలో ఎంత క్షుణ్ణంగా ఉండాలో యత్నించవలసి ఉన్న పూర్వ ఖర్మను నివారించు కోవటం అంటే ఏమిటో శ్రీ మాష్టారి ఆచరణలో తెలుస్తుంది. మనం ప్రాణం మీదకు వచ్చిన అంతటి కృషి చేస్తామో లేదో ! వారు అన్ని పూర్వాపరాలు విచారించి శ్రీ మాష్టారి ని ఉద్యోగంలో చేర్చుకోమని ఉత్తర్వు ఇచ్చారు. మనం కష్టాల నుండి బయట


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పడాలని ఉదాహరణకు ఉద్యోగం కై కాని, ఉన్నత చదువుకై కాని ఎలాంటి విషయంలో నైనా ఎలా ప్రయత్నం చేయాలో తెలుపుతున్నారు.

**ప్రాణ భయం – అలజడి లేని ఆచరణ :**

అలానే శ్రీ మాస్టారి బృందంలో ఒక డైన దామోదర్ అకాల మరణమప్పుడు శ్రీ మాస్టారికి ఎంతో ఆప్తులైన వారు వెనుదిరగటం, ఊరి లొ వ్యతిరేకత రౌడీలతో బెదిరింపు ఇలాంటి ఎంతటి కల్లోల పరిస్థితి ఎదురైనా శ్రీ మాస్టారు సాయి సేవ పట్ల విముఖులవ లేదు. జీవన భయంతో నిర్ణయం తీసుకోలేదు! వ్యతిరేకులైనా కత్తి పట్టుకుని ఎదురే వచ్చినా ద్వేషం వహించలేదు. శ్రీ సాయి సందేశం కై అర్థించి విద్యానగర్ నుండి ఒంగోలు వెళ్ళమన్న సాయి ఆదేశాన్ని అనుసరించారు. ప్రతికూల పరిస్థితులు, ప్రాణ భయం సైతం వచ్చినా గురువును ఆశ్రయించటం, మానసిక అలజడి లేక కార్య నిర్వహణ ఇచ్చట శ్రీ మాస్టారి లో చూడవచ్చు.


**ఆర్ధిక ఇబ్బంది- విశేష ప్రయత్నం – అమృత సందేశం :**

అలా ఒంగోలు చేరాక శ్రీ మాస్టారికి నివాసయోగ్యమైన ఇల్లు దొరక లేదు. ద్వారక పురిటి బిడ్డ. ఇంటి పైకప్పు నుండి ఇటుక పొడిరాలటం, toilet వసతైనా లేకుండటం, ఉద్యోగం లేదు. కొత్తగా ప్రింటింగ్ ప్రెస్ పెట్టారు. రోజు ప్రెస్ నుండి విక్రం ఆరోజు పనిపై వచ్చిన పైకం తొ బియ్యం తెస్తే కాని అన్నం వండలేని పరిస్థితి. ఇన్నింటినీ నిందించు కొంటూ, సాయి ఆదేశాన్ని శంకిస్తూ కూర్చోలేదు. బాధతో గడప లేదు. కష్టాలలో ప్రారబ్ధాన్ని హరించేలా విశేష సాధన చేయాలని చెప్పిన మాస్టారు శ్రీ సాయినాధుని లీలలు, బోధలు అంతర్మధనంతో సాయి-ప్రభోధామృతం అందించారు. సరైన నావికుడు అటుపోటుల్లో తెరచాపను తగు రీతిగా పట్టి ముందుకే వెళ్ళేలా చూసుకునే రీతి మన కష్ట కాలం లో సాధకుడు ఎలా తన విశేష ప్రయత్నం తొ భగవత్ స్మరణలో గడపాలో ఆ సమయంలో తనను ఎంతో ఉత్తమంగా ఎలా మలచుకోవాలో ఆచరాణాత్మక బోధ చేసారు.  కష్టాలు అనుగ్రహానికి గుర్తు కావటానికి ఆచరణ ఎలా ఉండాలో మనందరి కి ఆచరణలో చూపారు. శ్రీ మాస్టారి కష్ట కాలంలోని సాధనతొ అంతటి అమృతంభాండం సాధించి మనకిచ్చారు.

**వివాహిక జీవనం – అంతరంగం లో చలనం లేని ధర్మాచరణ – శరణాగతి**

శ్రీ మాస్టారి ముందు అభిప్రాయానికి మారు అయినా  శ్రీ పాకలపాటి గురువు గారి, సాయినాధుని ఆదేశాన్ని అసరించి వివాహం చేసుకున్న తరువాత కొంత కాలానికి అమ్మగారు మంచంలో ఉండవలసిన పరిస్థితి వచ్చింది. అప్పటికీ సాయి ని నిష్ఠుర పడుతూ గడపలేదు. అంతటి కష్టం కష్టమే అనిపించని రీతి సాయి సేవలో నిమగ్నమవుతూనే అమ్మ గారికి వైద్యం, అమ్మగారి, పిల్లల బాగు చూచేవారు. వాస్తు వల్ల ఇబ్బందని అంటే ఇల్లు మార్చారు కానీ ఆరోగ్యం  మెరుగుపడకుంటే దాని కై ప్రార్థిస్తూ కాలం వెళ్ళ బుచ్చలేదు. ‘ఋణాన్ని బంధాన్ని విశ్వసించి గుర్తించుకో’ , ”అనివార్య కర్మ ఫలాన్ని ఓరిమితో భరిస్తూ”,  శరణాగతి లోపం చేయక, సాయి సేవ ఇంకా ఉధృతంగా చేస్తూ వారి తృప్తి, శాంతుల  తో మనందరికీ, భావి జిజ్ఞాసువులు సాయి భక్తులందరి కీ శాంతి పంచారు. “ నమే భక్త ప్రనస్యతి” నా భక్తుడు బాధ పడడు అన్నట్లు పరిస్థితులపై కాస్త వానిని నియమించి నడిపించే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గురువు పై మనస్సు లగ్నం చేసి సంపూర్ణ శరణాగతి అంటే ఎలా ఉంటుందో మనందరికి ఆచరించి చూపారు. ధర్మాచరణ లో అంతరంగా చలించకుండా చేయటమంటే ఏమిటో చూపారు. ఆప్తులైన ఎందరో ఎదురు అయినా, సాయి ప్రచారంలో ధన నష్టం, ఎన్నో అపవాదులు వచ్చి వచ్చినా మరింత ఎరుకతో (శరణాగతితో) చేస్తూ అలా చేస్తే వ్యక్తి గత ఇబ్బందులు గా కాక సాయి సేవగా గురుసేవ గా ఎంతటి ఉన్నతి లభిస్తుందో శ్రేయస్సు కల్గుతుందో ఆచరించి చూపి మన ఆచరణకై ఎదురు చూస్తున్నారు.

<u>**శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత సంఘటనలు – కష్టాలలో వారి ఆచరణ**</u>

<u>**కష్టాలలో ఓర్పు –ధైర్యము-జన్మ సంస్కారము**</u>

ఇక శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత సంఘటనల నుండి వారు కష్టాలలో ఎలా వ్యవహరించా రో కొద్దిగా స్మరించు కుందాము. శ్రీ సుబ్బరామయ్య సార్ చిన్నతనంలో ఆడుకొనే రోజులలో చేతి గూడ పట్టు తప్పిపోయింది. వారి అమ్మ గారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమె. శ్రీ సార్ కు నొప్పిగా ఉన్నా దానిని కొంత సరి చేసుకొని అలానే గడిపి వేశారు. కష్టాలను భరించటం వారి జన్మ సంస్కారమేమో! పెద్ద వారయ్యాక కూడా చేత గూడా అప్పుడప్పుడు పడిపోవడం,నొప్పి చేసి సరిచేసుకోవటం అవసరం అయ్యేది. శ్రీ సార్ అలానే సరి పెట్టుకోవటం ఆశ్చర్యం.


<u>**ఉద్యోగం, స్వార్జితం – కష్టం మా ఋణమా !**</u>

శ్రీ సార్ B.Sc, B.Ed complete అయిన తరువాత కూడా అందరిలా చింతించటం, విమర్శలతో ను లేదా పెద్దలకు భారమై గడపటం ఇష్టం లేక స్వశక్తి పై ఆధార పడాలనే ఉద్దేశ్యంతో railway కూలి పనికి కూడా సిద్దమై వెళ్లారు. వారికి వారి తల్లి గారు నేర్పిన కొన్ని సంస్కారాలలో ఎంత కష్టమైనా వేనుకంజు వేయకుండా ఉండటం ఒక ఉత్తమ సంసారమేమో! సార్ తర్వాతి రోజుల్లో ధర్మాచరణ లో ముఖ్య అంశం ధర్మబద్ధమైన సంపాదనతో జీవించటం అని, ఒక వయస్సు వచ్చాక ఎవరి వద్ద చేయి చాచకుండా జీవించడం చాలా ముఖ్యమని చెప్పేవారు. లేకుంటే మనం వారికి, ప్రకృతికి కూడా ఋణ పడతామని, వారి సంస్కారాలు కూడా నెత్తి కెత్తించు కొంటామని చెప్పేవారు. వారు సహజంగానే ఆచరణ పుర్వక భోధ చేసారు.

<u>**నష్టం – అధర్మం- ఎవరిని నిందించడం ?**</u>

కలిచేడు లో ఉద్యోగం చేసే రోజులలో సార్ ఇంటి స్థలం వద్ద పక్కింటి అతను మోసం చేయటం కొంత ఆక్రమించటం జరిగింది. అది ఎవరికైనా కష్టమే. అలాంటి సమయాలలో సామాన్యుల మైన మనం దెబ్బలాట లేదా కోర్టు చుట్టూ తిరగటం మార్గంగా భావిస్తాము. సార్ ఆ విషయం తెలిపే కొంత ప్రయత్నం పెద్ద మనుషుల ద్వారా జరిపినా లాభం లేక పోవటంలో ఇంక ఆ ప్రయత్నం విరమించారు. అయితే ఆ అధర్మం గెలిచిందన్న బాధతో భగవంతుని తో ఊరి చివర శివాలయంలో చాలా సెలవ రోజులు ఏకాంతంలో ధర్మా ధర్మాల గూర్చి మొర పెట్టు కొనేవారు. ఇది మనందరికీ ఎంతో మార్గ దర్శకం .శ్రీ సార్ రామకృష్ణ పరమహంస మాట " అత్తరు దానితో గుద్దు లాడినా మేలే " అనే వివరణగా కష్ట కాలంలో, నష్టాలలో లౌకికమైన ప్రయత్నం చేసాక అనవసరపు రాగ ద్వేష అసూయలతో చెన్న బసప్ప, వీర బద్రప్పలుగా జన్మ జన్మలుగా భేద భావం వహించే కంటే అదే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

భగవంతునితో మోర పెట్టుకొంటే (ధర్మా ధర్మాల అవగాహన పెంచు కోవటం గూర్చి), ఆయన నే ఏకాంతంలో కన్నిటి తో ప్రార్థిస్తే ఎంత మేలో మనకు ఆచరణ పూర్వకంగా చూపారు.

అలానే వారి చేతికి రామకృష్ణ పరమహంస పుస్తకం రావటం, ఏకాంతంలో మరింత ప్రార్ధన శ్రీ భరద్వాజ మాష్టారి పరిచయం జరిగాయి. కష్ట కాలాలను సరైన రీతిన వినియోగించు కొంటే భవిష్యత్తు ఎంత ఉజ్వలంగా శాంతిమయంగా ఉంటుందో తెలిపే మచ్చు తునక ఇది.


**<u>ఆయాసం- నియమ పాలన – కష్టాలు అనుగ్రహానికి గుర్తు :</u>**

శ్రీ సార్ కు వివాహం తర్వాత కొన్ని సం || కు ఆయాసం పెరిగింది. ఆ ఉదృత అనారోగ్య పరిస్థితి సామాన్యుల మైన మనకైతే భగవత్ చింతన చేయమంటే దాత వేస్తాము. చిత్రంగా శ్రీ సార్ శ్రీ మాష్టారి మాట ననుసరించి శ్రీ స్వామి వారి వద్ద అనుభవం పొందటం, తర్వాత స్వామి సార్ ఊరి వద్దకు వచ్చినప్పుడు స్వామి సాంగత్యం కోసం వెళ్ళగానే ఆయాసం తగ్గి పోవటం గమనార్హం. మరో సందర్భంలో ఆయాసం ఉదృతమైనప్పుడు గొలగమూడి స్వామి సమాధికి దండం పెట్టుకు వెళ్లేందుకు రావటం వెంటనే ఆయాసం తగ్గి తరువాత బయలు దేరగానే ఆయాసం తిరగ పెడితే గోలగముడి కి  రాత్రికి చేరటం స్వామి ఆజ్ఞగా స్వీకరించారు. మాములుగా చుస్తే ఆరోగ్యం కోసమైనా సరే అటువంటి ఆజ్ఞను అసంతృప్తి గానే స్వీకరిస్తాము. ఎందుకు అంటే అప్పటికి గొలగమూడి లో కనీస వసతులు ఇల్లు, నిలువు నీడ, సరైన ఆహార సదుపాయాలు, నీటి వసతి, వంట కు సదుపాయం ఏమీ లేవు.  శ్రీ సార్ ఇవే వి కష్టాలుగా తలవలేదు. పైగా రోజు 50 K.M. వెళ్లి కలిచేడు లో ఉద్యోగం చేసి రాత్రికి గొలగమూడి తిరిగి వచ్చి నిద్ర సమాధి సేవ చేసారు. ఏమైనా అడిగితే నా ప్రారబ్ధం కర్చు చేసు కొవటానికి అనే వారు. కష్టాలలో ఉన్న వారు ప్రత్యేక ప్రయత్నం ఎలా చేయాలో, ప్రారబ్ధ కర్చు కై ఎలా శ్రమించి భగవంతుని మెప్పించాలో ఆచరణాత్మక బోధగా చూపారు. సామాన్యంగా మనం కష్టాలు తీర్చు కోడనికే మనం భగవంతుని ఆశ్రయిస్తాము. ఎంత త్వరగా తీరితే అంత త్వరగా మన పూర్వపు పనులకు సంస్కారాలకు దాసోహం అవ్వాలానే ఆతృతతో ఉంటాము. కానీ ఇచ్చట శ్రీ సార్ కు ఆయాసం –ఆరోగ్యం మిషతో స్వామి సన్నిధికి శాశ్వతం గా అంకితం అయ్యారు.

**<u>కష్టాలు –విమర్శలు-(విద్యుక్త) ధర్మాచరణ :</u>**

ఏదైనా వంక దొరకగానే విద్యుక్త ధర్మం అశ్రద్ధ చేసే మన సంస్కారం కు భిన్నంగా శ్రీ సార్ ఇంతటి శ్రమ, కష్టం లో కూడా తన విద్యుక్త ధర్మానికి ఎక్కడ లోపం రానీయ లేదు. పరీక్షలు అయి పోవటం తోనే పేపర్లు ఇవ్వటం, సమయానికి స్కూల్ కు వెళ్ళడం నుండి పాఠం హృదయానికి హత్తుకునేలా చెప్పడం వరకు అన్ని విధులు క్షుణ్ణంగా నిర్వర్తించే వారు. పోనీ ఇంత చేస్తుంటే నలుగురిలో సార్ కు గుర్తింపు ఉందా అంటే తమ విమర్శలు, తమ సొల్లు కబుర్లు వినరని, పరీక్షల్లో ఖచ్చితంగా ఉంటారని కొందరు teachers ల కే కినిక అయితే; గొలగమూడి లో సత్సంగం లో, రచనల్లో వేషధరణే భక్తి కాదు అని చెప్పినందుకు “భక్తులను కుసే” మరి కొందరికి కినుక! ఇవ్వన్ని ఓరిమితో భరిస్తూనే తమను చంపుతానని బెదిరించినా కష్టముగా అనుకోక ధర్మ మార్గం నుండి (గురువు పై విశ్వాసంతో) తొలగలేదు. కష్టాలు తాత్కాలికంగా తొలగుతాయని ప్రక్క దారులు వెతకలేదు. “నమే భక్త ప్రణస్యతి -నా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


భక్తుడు బాధ పడడు. నశించడు. పరిస్థితులపై కాక వానిని నియమించి నడిపించే భగవంతుని పై మనసు లగ్నం చేస్తాడు. " అన్నట్లు స్వామి ఆజ్ఞ లేక ఏమి జరగదు అనే విశ్వాసంతో నిశ్చింతగా సంపూర్ణ శరణాగతి చేసి ఉన్నారు. కష్టాలలో కూడా మన కర్తవ్యం నిర్వహణ, మన మనోభావం ఎలా ఉండాలో ఆచరత్మకంగా తెలుపుతున్నారు.

<u>ఆప్తుల బాధలు – సద్గురుని కి నివేదన</u>

పోనీ ఇంత శరణాగతి తో ఈ కష్టాలకు చలించక ఉంటే అంతటితో సరి పోయిందా ! శ్రీ సార్ కుమారుని కి శేషయ్యకు చిన్నప్పటి నుండి మానసిక ఎదుగుదల తక్కువ. చదువు మొ || రాలేదు. అందరు స్వామిని మాష్టారిని అడగమని ప్రోద్బలం చేస్తే ను, స్వామి కూడా ఏమి కావాలి అని అడిగితే "తన కుమారుని బాధ్యత వహించమని" స్వామిని అడుగుతారు. స్వామి ఆశీస్సులు ఇచ్చినా మనము అనుకునేట్లు చదువు రాలేదు ! అవసర మైన ప్రయత్నాలైతే చేసారు కాని సార్ దాని కై చింతిస్తూ గడపలేదు. స్వామి సేవలో ఎక్కడ లోపం రానీయలేదు. అసంతృప్తితో తన మనసు పాడు (రొచ్చు) చేసుకొని తన అశాంతి తో ఇతరులకు అశాంతి పంచలేదు. కష్టాలలో మన ప్రార్ధనను భగవంతునికి విన్నవించి అయన ఇష్టానికి ఎలా వదిలి వేయాలో, మనము అడిగినది లేదా మనము మనవాళ్లు ఉహించినది, జరుగకున్నా ఓరిమితో ఋణానుభందాన్ని, ప్రారబ్ధాన్ని గుర్తుంచి మన కర్తవ్యాన్ని ఎలా చేయాలో ఆచరించి చూపారు. చింతిస్తూ గడపటం కాదని అన్ని జీవులలో ని గురు సేవ చేస్తూ క్రొత్తవితగిలించు కోకుండా జీవించటం ఎలాగో ఆచరణాత్మక భోధ చేసారు. ఎందరి దుఃఖ నివారణకు తన సమయం వెచ్చించి వారి కష్టాలను, తన కష్టాలుగా భావించి తొలగే మార్గం చూపి ఆనందం పంచటం ఎలానో చూపారు కానీ తన విషయం మాత్రం వకాల్తా స్వామికి ఇచ్చి నిశ్చింత గా గురుసేవ చేశారు.

శ్రీ సార్ స్వామిని తరచు మంచాన పడకుండా తెసుకు వెళ్ళమని అడిగే వారు. కాని సార్ చివరి 5 సం|| పైగా మంచంలో ఉండవలసి వచ్చింది. ముఖ్యంగా మనం అనుకున్నది జరగనప్పుడు (అడిగినది భగవంతుడు జరపనప్పుడు) మన చింతకు అవధులు ఉండవు అన్నది మనకు ప్రత్యక్ష (నిత్య) అనుభవమే! కాని సార్ ఆ అయిదు సంవత్సరాల లో ఎప్పుడూ తీరని విచారంలో ఉన్నట్లు కానరాదు. అనారోగ్య పరిస్థితి వస్తే ఎప్పుడు తగ్గుతుంది అనే దానిపైనే మన నిశ్చింత ఆధార పడుతుంది. తగ్గదు అని కనుక తెలిస్తే ఎంత నిరాశ మనను ఆవారిస్తుమ్దో ! అలాంటి సమయాలలో మన ఆరోగ్యం గూర్చి తప్ప మరో ఆలోచన చింత చేయలేము. అలాంటిది సార్ ఆ స్థితిలో కూడా మనం చెప్పుకునే బాగోగులో విని మనకు ఓదార్పు, ఆశ్సిస్సులు, అభయం కూడా ప్రసాదించే వారు. శరీర బాధ తాత్కాలికంగా ముఖంలో కనపడినా ప్రశన్నతకు, నిరంతరం వారి నిశ్చల స్థితి కి భంగం కాకుండా ఉండేది. సాయి మాస్టర్ సేవ ట్రస్ట్ activities కు సంబంధించిన కార్యక్రమాలు వివరంగా విని వాటికీ అశ్శిస్సులు, మార్గం సుగమం చేయటం వారికే దక్కింది. సుఖ దుఃఖాలను భగవత్ ప్రసాదం గా భావించి సంపూర్ణ శరణాగతి తో జీవించడం అంటే ఏమిటో, గురు సేవలో ఎంతటి కష్టం అయినా తన మేలుకే అనే నిష్ఠ వహించడం ఎలా నో శ్రీ సార్ ఆచరణ ప్రత్యక్ష వివరణ కాదా ! ఇలా సంపూర్ణ శరణాగతి చేశారు కనుకనే సార్ మాటను స్వామి తప్పక జరిపిన సన్నివేశాలు ఎన్నో, అంతటా ఉన్న చైతన్యమై


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సమాధి అనంతరం దర్శన ఆశీస్సులు ఇవ్వగలుగుతున్నారు అని "పరోపకారాయ మిదం శరీరం", "శ్రమతో సేవ సేవతో కైవల్యం" పుస్తకాలలోని సంఘటనలు తెలుపుతున్నాయి.


<u>**ఇతరుల కష్టాలలో మార్గం చూపడం:**</u>

ఇంతటి కష్టాలను కూడా భగవత్ ప్రసాదాలుగా తీసుకోని వారిపై మనస్సు లగ్నం చేసి వారి రుపులైనారు కనుకనే ఆర్తితో స్వామిని ఆశ్రయించిన శ్రీ సార్ అస్సిస్సులు, మాట కొండంత అండగా పని చేసేవి అనుటకు ఒక్క ఉదాహరణ ఇచ్చట చర్చించు కుందాము: శేషు కృష్ణ 2002 సం || నుండి ఉద్యోగం కోసం చేయని ప్రయత్నం లేదు. అతని చదువు Botaony & Zeology అయినా software కోర్స్ నేర్చుకొని software ఉద్యోగం కోసం ఎంతో కష్టపడి ప్రయత్నం చేశాడు. ఎన్నో కంపని ఉద్యోగాలకు ఇంటర్వ్యూ వరకు కూడా వెళ్ళడం కాని చివరి కి ఉద్యోగం రాకుండటం ఇలా ! 2005 వరకు ఎంత ఉద్రుతమైన ప్రయత్నం చేసాడంటే అతని కండ్లు ముస్తే ఉద్యోగంలో అమెరికా వెళ్ళడం కనిపిమ్చేదట. అతనికి ఇంక ఈ కష్టాలకు end ఎప్పుడు అని, ఉద్యోగం ఎప్పుడు వస్తుంది అని ఉండేది. ఆ సమయంలో శ్రీ భరద్వాజ మాష్టారి పుస్తకాలు, శ్రీ సార్ వ్రాసిన "నాకు తెలిసిన మాస్టారు" చేతికి అంది చదివాడు. 2005 లో ఒకరోజు నాకు తెలిసిన మాష్టారు లో దామోదర్ కు ఉద్యోగ ప్రయత్నం ఒక సంవత్సరం చేసాక ఒక వారం పారాయణ చేస్తే కాని ఉద్యోగం రాలేదని, "ఈ పారాయణ ముందే చేసి ఉంటే అప్పుడే ఉద్యోగం వచ్చేది" అని మాష్టారు చెప్పిన మాట హృదయానికి హత్తుకుని గొలగమూడి వచ్చి స్వామిని సేవించి ప్రార్థించాలి అని అనుకున్నాడు. ఆ రోజు రాత్రి శ్రీ మాస్టారు స్వప్న దర్శనం ఇచ్చి గొలగమూడి వెళ్ళమన్నారు. గొలగమూడి వచ్చి సార్ ను కలిస్తే సార్ "స్వామి చుట్టు నువ్వు శ్రద్ధగా ప్రదక్షిణాలు చేయి అప్పుడు జాబ్స్ నీ చుట్టు తిరుగుతాయి" అని చెప్పారు. అట్లే 40 రోజులు ఇంక ఇంటర్వ్యూ లు సైతం పట్టించు కోకుండా (బాహ్య /వేరే ప్రయత్నాలతో సంబంధం లేకుండా) స్వామికి ప్రదక్షిణాలు చేస్తూ ప్రార్థించాడు. తరువాత ఇంటికి వెళ్ళితే అతనికై ఇదివరలో అప్లై చేసిన job ఒకటి సిద్ధంగా ఉందని వారు వచ్చి job లో join కమ్మన్నారని తెలిసింది. ఆ తరువాత శ్రీ సార్ చెప్పినట్లు ఎన్నో మంచి ఉద్యోగాలు రావటం, అమెరికా వెళ్ళడం కూడా జరిగింది.

అలానే ఇంకొక సారి తనకు కడుపునొప్పి తీవ్రమై ఆఫీస్ లో పని కూడా చేసుకోలేక దిక్కు తూచక గొలగముడి రావాలని పించి వచ్చాడు. తెల్లవారుజాముకు గొలగముడి చేరి కొంచం కునుకు తీస్తే స్వామి పడుకుంటే ఏమి తగ్గుతుంది ప్రదక్షిణలు చేయి అన్నారు ! అట్లే ప్రదక్షిణలు చేస్తే స్వస్థత చేకూరటం చిత్రం. కష్టాలలో సద్గురువును ఆశ్రయిస్తే కష్ట పరిస్థితి తగు విధంగా తీరటమే కాక మనకు వారిపై దైవంపై విశ్వాసం బలపడుతుంది, వృద్ధి చెందుతుంది. సద్గురు లేదా నిజమైన సద్గురు భక్తుల మాట పాటించడమే కష్టాల నివృత్తికి సులభ, ఉత్తమ మార్గం. **కష్ట నష్టాలను శిక్ష గా తీసుకుంటామో లేక శిక్షణ గా మలచుకొని మెరుగు పడతామో మనకే వదిలి మన ఆచరణకై చూస్తున్నారా మహాత్ములు. అలా జీవించి వారి కృప పొందుదాం !**



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


## మనం కష్టాలో విశ్వాసం నిలుపు కొంటూ మన భావం కర్తవ్యం ఎలా ఉండాలో ఈ letter లో సార్ తెలుపుతున్నారు:

గొలగమూడి
30-04-1997

పూజ్యగురుబంధు శ్రీమతి భవానీ గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మీరు నన్ను దైవాంశసంభూతులని వ్రాయడం తగదు. అర్హతలేని దానిని నెత్తిన పెట్టుకొంటే అణగిపోవడం తప్ప మరేమీ ప్రయోజనం లేదు. మీకు జాబు వ్రాయాలని ఈ కాగితం తీసుకున్నాను. ఎంత చిత్రమో ఈ కాగితం వెనుక ఉన్నవారి అనుభవం చూడండి. ఒకామెకు శ్రీ స్వామి వారంటే తెలియదు, కాని నిన్ను నమ్ముతాను మా ఆరోగ్యం చేకూరితే అని షరతు పెట్టింది. ఆ పరమ కారుణ్యమూర్తి ఆమె కోరిక తీర్చి నమ్మిక కుదుర్చినారు. అయితే ఆమె ఆ భక్తిని చివరి శ్వాస వరకూ ఉంచుకొని, కాపాడుకొనే బాధ్యత ఆమెపై ఉంది. ఆమె అలా చేయకుంటే కష్టాలు తప్పవు. 2వ అతను అన్ని విధాల బాగా విసి 'పోయి బాగైతే టెంకాయ కొడతాను, చనిపోతే ఇక్కడే పూడ్చేసి పోతాను ఈలోగా ఈ గ్రామం వదలి పోను అన్నాడు. 3వ నాటికే నయం అయింది. చివరి శ్వాసవరకూ విశ్వాసాన్ని నిలుపుకొనే భాధ్యత మనపై ఉంది. ఇలాంటి పేపరు మీకు జాబు వ్రాయడానికి రావడామే చిత్రము. జాబు వ్రాసే ముందు ఆ ప్రింటు చూచి మీ విశ్వాసాన్ని బలపరుచుకోండి. కష్టాలకు కృంగక, సుఖాలకు పొంగక ఉండడమే నిజమైన భక్తి. 1979లో మాష్టారుగారు కొన్ని విషయాలు చెప్పారు. అవి ఒక పెండ్లి పత్రికలో వ్రాసుకొన్నాను. అందులో అంటారు, ఇప్పటి మన పరిస్థితులు, బంధువులు, స్నేహితులు, ఆశ్రితులు. వీరి ద్వారా మనకు కలిగే అనుభవాలు అన్నీ పూర్వం మనకు వారికి గల ఋణానుబంధాన్ననుసరించి కలిగేవే. బ్యాంకులో డబ్బుతీసి అప్పులవారికి కట్టుతూ బాధపడడమెందుకు. ఆయా ఋణాను బంధాలు తీరిపోగానే మనుషుల మనస్సులు మారి మన ఎదుటివారి ప్రవర్తనలో మార్పు చూపిస్తారు అని సెలవిచ్చారు. ఇందుకు వారే ఉదాహరణగా నిలిచారు.

తన్ను అమ్మ, అక్క అని బూతులు తిట్టి కత్తి చూపిస్తూ షుమారొక నెలరోజులు నిర్దోషియైన తనను తిడుతుంటే కూడా వారు పై సూత్రాన్నే మనసులో నింపుకున్నారు. బాకీ చెల్లిపోతుంటే సంతోషించాలి కానీ ఆ ఎదుటి వ్యక్తిపై ద్వేషం వహించరాదు. అలా వహిస్తే తిరిగి మరు జన్మకు చెన్నబసప్ప, వీర బదప్పలలాగా తయారవుతామని అనుక్షణమూ నిర్లిప్తంగా ఉండేవారు. 6 నెలల తరువాత ఆ దూషించిన వాడు మనసు మారి మాష్టరుగారి పాదముల మీద పడి క్షమాపణ వేడుకోవాలంటే అక్కడున్నవారు అతనిని దగ్గరకు రానీయలేదు, కానీ ఆ కరుణామయుడు ఆ వ్యక్తిని దగ్గర కూర్చోబెట్టుకున్నాడు. అతడు మాష్టరుగారి పాదములపై పడి క్షమించమని వేడుకొని కంటికి కడివెడు కన్నీరు కారుస్తాడు. కానీ మాష్టరుగారు అంటారు "నీవు నన్ను ఏమీ చేశావని క్షమించమంటావు, అందరినీ క్షమించేది బాబా గదా. అదంతా మరచిపో అని తలనిమిరాడు". గనుక మనం కూడా మన చెడ్డ అనుభవాలను పూర్వ జన్మలో మన చెడ్డకర్మే ఇప్పుడు వారికలాంటి బుద్ధులు కలుగ చేసింది. వారిని మనం నిందించరాదు అనే విశ్వాసంతో ఉండి శ్రీ సాయీశుని కృపను పొందే యత్నము చేయాలి.







మందిరానికి మీవారు పోవద్దన్నాక మీరు హృదయ పూర్వకంగా పోకుండా ఉండండి. నాకు సత్సంగం ప్రసాదించ మని సాయిని వేడుకోండి. ఇంట్లోనే సత్సంగం ప్రసాదిస్తారేమో మనకేమి తెలుసు. సాయి ఏది చేసినా మన మంచికే చేస్తారు అని హృదయపూర్వకంగా నమ్మండి. నిత్యం ఇంటిలో ఉతికిన గుడ్డ కుర్చీలో పరచి సాయి పటంగానీ లేక ముగ్గురి పటాలు పెట్టి నిత్యం ఒకే టైంలో 108 కి తగ్గకుండా ప్రదక్షిణాలు చేయండి. ఇది అది అని కోరకుండా నాకు తృప్తి, శాంతి ప్రసాదించండి. మీరు ఎల్లప్పుడూ నాకు తోడుగా నిలవండి నాకీ జన్మకింకేమీ వద్దు అని ప్రార్థిస్తుండండి. మనకేది మంచిదో అది మనకంటే వారికే చక్కగా తెలుసు. టైఫాయిడు బిడ్డ తల్లి పెరుగన్నం పెట్టలేదని తల్లిపై అలుగుతుంది. కానీ తల్లి పెడుతుందా? గీపెట్టినా పెట్టదు. బార్లీనీళ్ళో, పళ్ళ రసమో ఇస్తుంది. సాయికూడా మనకు అలాగే చేస్తారు. ఏది మంచిదో ఏ జీవికి ఎప్పుడు ఏమి చేయాలో వారికి తెలిసినంతగా మనకెలా తెలుస్తుంది. కృతజ్ఞతా పూర్వకమైన సంపూర్ణ శరణాగతి ఒక్కటే మనం చేయవలసిన పని, మాష్టరుగారి భార్య గారిని, తీసుకొని చూచుకోండి. ఆ మహాతల్లి పరిస్థితి ప్రపంచంలో ఎవ్వరికీ రాదు. ఇద్దరు చిన్న పసికూనలు, ఆస్తిపాస్తులు లేవు. తాను నడిమంచం నుండి దిగలేదు. సర్వం మంచంలోనే జరుగాలి. మరి ఆమె సాయిని ఏమని ప్రార్థన చేయాలి. అట్టి విషమ పరిస్థితులలో మాష్టరుగారు చాటుకు పోయారు. ఆమె గారి ముఖంలో చింత, బాధ వెతికి చూచినా కనిపించవు, అన్నింటికీ సాయినాథుడే గతి. వారిష్టానుసారం జరగనియ్. సాయినాథా నీ ఎడల నాకు గాఢమైన భక్తి విశ్వాసాలు.

ఈ విశాల విశ్వమంతా మీ లీలారూపంగా దర్శించి పులకించే జ్ఞానాన్ని ప్రసాదించు అని మాత్రమే ప్రార్థిస్తుంటాను. వారి పరిస్థితే మనకు ఆశయం, ధ్యేయం, ఉదాహరణగా ఉండాలి. మనలను ఆలా నడిపించమని హృదయపూర్వకంగా ప్రార్థించండి.

మీ భర్తగారి అభిమతానికి భిన్నంగా ఏనాడూ నడుచుకోవద్దు. వారి అభిమతానికి భిన్నంగా నడుచుకోవలసిన పరిస్థితి శ్రీ సాయి మీకు ఎప్పుడూ కలిగించకుండా ఉండాలని ప్రార్థన చేస్తున్నాను. మనము ఇష్టము అయిష్టము అనే సంకెళ్ళలో బంధించబడినంత వరకే వారి ఇష్టానికి భిన్నంగా నడుచుకోవాలని తలుస్తాము. వారి పద్ధతి తప్పని తలుస్తాము. వారి స్థానంలో మనముంటే అప్పుడు ఎలా ఉంటుందో యోచించండి. భర్త, అత్త, మరుదులు మిగిలిన వారు బిడ్డలు అందరూ బాబా రూపాలే నన్న సత్యం మరువడమే మన ఇష్ట ఇష్టాలకు కారణం. అందరూ ఆయన రూపాలే అని హృదయ పూర్వకంగా విశ్వసిస్తే ఇక వారి ఇష్టమే మన ఇష్టమవుతుంది. మనలోనే ఉన్న సాయిని చూడలేక ఎక్కడో సత్సంగంలో ఏమో చూడాలను కోవడం పొరపాటు. మీరు మందిరం గురించి ఇంటిలోనే పారాయణ చేయండి. సర్వ జనులకు శుభం జరిపించమని ప్రార్థించండి. సాయి తప్పక చేస్తారు. అసలు సాయి కంటే మనం కరుణా మయులమా అని రామకృష్ణ పరమహంస అంటారు. "ముందు నీవెవరో తెలుసుకో అవతల దేశోద్ధారణ చేస్తువుగానీ" అని గనుక శాంతి, సుఖము ఎక్కడ ఉన్నాయి. ఇష్టము అయిష్టము లేకుండా, లోకం ఏమనుకుంటుంది అనే భావం రానీయకుండా జీవించడం నేర్చుకోవడంలోనే నిజమైన సుఖం, శాంతి ఉంది. ఎవరి మనసూ గాయపరచకుండా జీవించడం నేర్చుకోవాలి.






Be a beggar in your own house అంటారు మా గురువుగారు. అంటే "నీ సొంత ఇంట్లో భిక్షగానిలా జీవించడం నేర్చుకో" నాకు సుఖం, శాంతి ఈ ఒక్క సూత్రం వల్లనే ఏర్పడ్డాయని గంతా పదంగా చెపుతాను. నా భార్య ఎన్నో విధాల తన అభిరుచుల ప్రకారం నేను నడవాలంటుంది. సరే అలాగే, ఈ రూపంలో నా దగ్గరున్న సాయిని నొప్పించడం తగదని నా జీవితాన్నే మార్చేసుకొన్నాను. నీవు రోజుకు ఇన్ని గంటలు నిద్రపోవాలి అని అంక్షలు పెడుతుంటే సరే. ముసుగుతన్ని కదలకుండా పడుకొని నామం చెప్పుకొనేది. ఈ విధంగా సాయి నన్ను సాధన చేయమన్నాడని అలాగే చేస్తాను. నేనామె మాట పాటించానని ఆమెకు తృప్తి. జబ్బుల వాళ్ళను ఇంట్లోకి రానియ్య వద్దంటుంది. ఈ మధ్య శరీరమంతా తెల్ల బొల్లి గల అతను వచ్చాడు. రానియ్యవద్దని చెప్పింది. సరే. అయనకు మన పాత ఇంట్లో ఉన్న చిన్న రూము ఇచ్చేటట్లు ఏర్పాటు చేశాను. ఆమె పరిస్థితులో నేనుంటే నేను కూడా అలానే అనే వాణ్ణికదా! మనం చెపితే ఆమెకు బోధపడదు. అట్లాగని ఆమెతో పోట్లాడడం సాయికి అంగీకారం కాదు. ఆ రూపంలో ఉండేది అయనే కదా. తాజుద్దీన్ బాబా చెపుతారు: కాబాను తగలపెట్టినా పరవాలేదు, మద్యం సేవించినా పరవాలేదు. విగ్రహారాధన జరిగేచోట ఉన్నా పరవాలేదు. మనిషి హృదయం గాయపరచకు. భగవంతుని ఏడవ స్వర్గం మానవ హృదయంలో ఉంది అన్నాడు. గనుక ఆమెను నొప్పించేదే లేదు. ఇక మాకు వైరుధ్యమే లేదు. ఆమె నన్ను దైవంగా భావించకుంటే ఆ ఖర్మ ఆమెకుంటుంది. నేను ఆమె హృదయాన్ని గాయపరచరాదు గనుక శాంతి, సుఖం. హాయిగా జీవితం గడుస్తుంది. ఎన్నో విధాల నా అభిమతానికి భిన్నంగా నడుస్తుంది. అన్నింటికీ ఒకటే మందు ఇష్టము అయిష్టము లేకుండా జీవించం. ఆశపోతే అంతా పోతుందయ్యా! సత్సంగం చేస్తే శాంతి వస్తుంది, అనేది ఒక ఆశ. ఆ ఆశపోతేనే అంతా పోయేది. మందిరంలో పారాయణ చేస్తే అందరూ బాగుపడతారు. అందరినీ బాగుపరిచేది అసర్వేశ్వరుడు మాత్రమే కానీ మన పారాయణ కాదు. ఏ సాధనయినా మన ఉద్ధరణ కొరకే అనే భావన పోయి ఏదుటివారిని మన సాధన ద్వారా ఉద్ధరిస్తామని తలంచిన క్షణంలోనే మన పతనం ఆరంభ మయిందని గుర్తించమంటారు మాష్టరుగారు. మరి మాష్టరు గారు సత్సంగాలు చేయమన్నారు కదా అంటారు. సత్సంగం అంటే అందరికీ చెప్పమని మాత్రమే భావమా? మహనీయుల చరిత్ర పారాయణ మననం చేసుకోవడం కూడా సత్సంగమే. గనుక మనకు నీడ దొరికింది. ఆ నీడన వీలున్న సాధనలు చేసుకోవడమే మంచిది. అది మంచిది ఇది మంచిది అనుకోవడం భ్రమ. ఇష్ట అయిష్టాలు లేకుండా జీవించడం. ఇతరులను గాయపరచకుండామన ఋణానుబంధాన్ననుసరించి తారసిల్లిన శ్రీ సాయి రూపాలే ఇవి. వీరిని సంతృప్తి పరచాలి. అప్పుడే బాబా సంతోషిస్తారు అని ఆ విధంగా నడుచుకోవడమే సాధన. ఇంటిలో భిక్షగాని జీవితం సాగించు. ప్రపంచం ఏమను కొంటుంది అన్న దృష్టి తొలగించుకో అన్న మహనీయుల వాఖ్యాలనే మనం శరణు పొందాలి.

మాష్టరుగారు ఒకరోజన్నారు: మానవులకు త్రికరణ శుద్ధి లోపించింది సుబ్బరామయ్య అని. అదేట్లా సార్ అన్నాను. మాష్టరు గారు:

త్రికరణాలు అంటే మనస్సు, చేతలు, నోరు. ఈ మూడు ఒకే విధంగా ఉండడం త్రికరణ శుద్ధి అంటారు. రోజుకు అయిదు మార్లు కూడా పూజ చేసేవారున్నారు. అందులో "త్వమేవ మాతాచ పితా త్వమేవ త్వమేవ బంధుశ్చ సఖాత్వమేవ త్వమేవ సర్వం మమదేవ దేవ" అనేది ఒక శ్లోకం. తల్లీ, తండ్రి, బంధువులు స్నేహితులు, అందరూ నీవే అని ఎన్ని మార్లు అయినా శ్లోకం చదువుతాము కానీ అలా నడుచుకుంటామా. నోటితో చెప్పేది ఒకటి చేతలతో చేసేది మరొకటి. ఎన్నాళ్ళుగా పూజలు చేసినా వీరికి సాయికృప కలుగుతుందా అని. గనుక అందరి రూపాలలో అయనే ఉన్నాడు అని భిక్షగానిలా ఆశలేకుండా జీవిస్తే సుఖము, శాంతికి కరువుండదు. గనుక అలా నివసించే బుద్ధిని ప్రసాదించమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తాము. దొరికిన ఆశ్రయాన్ని జాగ్రత్తతో ఇష్టం అయిష్టం లేకుండా అందరిలో బాబానేచూడాలి.

అందరినీ సాయిరూపాలుగా ఆదరిస్తుండండి. సాయి తప్పక కృప చూపుతారు.


శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని, ప్రార్థిస్తూ,

మీ

పె.సుబ్బరామయ్య



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**ఋణానుభంధాన్ని విశ్వసించి హృదయంలో రాగ ద్వేషాలు తొలగిమ్ముకోవటం ఎలానో – క్రొత్తవి తగిలిమ్ముకోకుండా అనుక్షణం జాగ్రత్త పడటం గూర్చి ఈ letter లో సార్ వివరిస్తున్నారు:**

ఓమ్

మీరు రామారావుగారి ద్వారా పంపిన అవధూత బోధామృతం తాలూకు డబ్బు అందినది. మరలా 10 పుస్తకాలు నాగేశ్వరరావు గారి అడ్రసుకు పంపాను. షిర్డీ, నరసోబవాడీ, గాణగాపూరు యాత్ర పోక ముందు (1) దత్తావతార మహత్మ్యము అనే శ్రీ మాష్టారుగారి గ్రంధము బాగా చదవండి. అప్పుడు ఆయా స్థలములలో ఏమి చూడాలి, ఎలాంటి భావములు కలిగి ఉండాలి, ఎక్కడ ఏమి చేయాలి తెలుస్తుంది. నరసోబవాడీలో కనీసం మూడు నిద్రలైనా చేసేటట్లు చూడండి. అంతమంది మహనీయుల సజీవ సమాధులుగల మరొక ప్రదేశం లేదని చెప్పేవారు మాష్టరుగారు. అక్కడ మీరు మీ వంట మీరే చేసుకున్నాసరే, బ్రాహ్మణుల ఇండ్లలో ప్రతి ఇంట్లో ఒక రూము ఉంటుంది. వచ్చిన యాత్రికులు అక్కడ దిగి వారింట భోంచేసి డబ్బులివ్వడం ఉంది. కొందరు లాడ్జింగులలో కూడా దిగుతారు. మందిరం వెనుక అనుకొని సత్రం ఉంది మందిరానిది. అక్కడ వంట చేసుకొని తినవచ్చు. నేను వారంరోజులు అక్కడే ఉన్నాను. అక్కడొక తెలుగు అతను ఉన్నాడు. చిమ్ముతుంటారు. అతను మన వస్తువులు జాగ్రత్త చేస్తారు. మరి ఇప్పుడు ఆయన ఉన్నారో లేదో తెలియదు. బస్సుదిగిన చోటుకు మందిరం దగ్గరే. మందిరం ముందే నది. యాత్ర కొరకు శ్రీ దత్తస్వామి కృపకలుగాలని (2) గురుచరిత్ర గానీ శ్రీ సాయినాధుని చరిత్ర కానీ ఒక పారాయణ చేయండి. తప్పక వారే అన్నీ చూపిస్తారు.


పట్టుదల, విశ్వాసం, ఓర్పు ఒకేసారి రావు. నిత్యం నిద్రకుపక్రమించే ముందు విధిగా ఆనాడు మనం చేసిన కార్యక్రమమందలి తప్పు ఒప్పులను సమీక్షించుకోవాలి. ఒక ఐదు నిమిషాలు మనసులో విధిగా గుర్తుకు తెచ్చుకొని మనం తప్పుచేసిన చోట హృదయపూర్వకంగా తీవ్రంగా సాయినాధునికి క్షమాపణ చెప్పుకుంటూ తిరిగి అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త పడే ప్రయత్నం చేస్తూ ఉంటే క్రమంగా అలవడుతుంది. ఎన్నో జన్మలుగా వచ్చిన సంస్కారాలుగదా ఇప్పటి మన ప్రయత్నం. "పూర్వం మన ఋణానుబందాలే ప్రస్తుత మన బందువులు స్నేహితులు, చుట్టుప్రక్కల పరిస్థితులు, అనుభవాలు. బ్యాంకులో డబ్బుతీసి అప్పుల వాళ్ళకు చెల్లిస్తూ బాధపడడ మెందుకు, అంటారు. ఆత్మజ్ఞాని అయిన పూజ్య పాదులు మాష్టరు గారు.

సాధన అను ముసుగులో నున్న నాకు సరైన పాఠం భోదించేందుకే ఈ కార్డు దొరికింది.

నాకు ఈ జన్మలో కీడుచేసిన వారనేకులు గలరు. ఆ సమయంలో ఓర్చుకొని తగువులాట లేకుండా ఇవతలకొచ్చాను. ఆ తర్వాత వారు ఎదురు పడగానే వారిని చూడగానే నా మనసులో ఎలాంటి భావాలు వస్తాయో యోచించండి. వద్దన్నా కొట్టొచ్చినట్లు ఈ వ్యక్తి నాకిలా చేశాడు. వీడు దుర్మార్గుడు. వీని మొగం చూడకూడదు. అని అనిపిస్తుంది. ఇది సరైన పద్ధతి కాదుగదా. పూర్వం మనం చేసిన కర్మ వల్ల వాని ద్వారా అలాంటి అనుభవం మనకు కలిగింది. దానిని



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

బ్యాంకులో డబ్బుతెచ్చి అప్పు కట్టినట్లు ప్రవర్తించాలే గానీ మన మనసులో ఎలాంటి భావాలూ ఉండనీయరాదు. అలాంటి భావాలు మనసులో పెట్టుకొని పైకి మాత్రం ఏమీ ఎరగనట్లుండడం దొంగసాధనన్నమాట. ఆ వ్యక్తుల ఎడల నా హృదయంలో ద్వేషం లేకపోయిందా, రాగ, ద్వేషాలు ఎప్పుడు పోవడం.

ఒకసారి మాష్టరుగారిని కనీసం 1 నెల రోజులు అమ్మ దగ్గర నుండి అన్నీ బూతులూ తిడుతూ కత్తి తీసుకుని ఇంటి ముందు నిలబడి తిట్టిన వాని ఎడల నాకైతే ఆ తర్వాత ఎలాంటి భావాలుండేవో వాడు కనబడితే నేనెలా ప్రవర్తిస్తానో ఊహించండి. ఆరునెలల తర్వాత ఆ వ్యక్తి మాష్టారుగారి కాళ్ళ మీద పడి క్షమాపణ చెప్పాలంటే, అందరూ అతనిని మాష్టరుగారి దగ్గరకు రానీయలేదు. కానీ ఆత్మజ్ఞాని గనుక పై సూక్తిని నరనరాల్లో సహజ సిద్ధంగా జీర్ణించుకొని యున్న మాష్టరుగారు మాత్రం అతని గొంతు దూరం నుండి విని "రా ధనుంజయా" అంటూ పిలిచి తన దగ్గరే కూర్చో బెట్టుకుంటారు. అతడు మాష్టారుగారి పాదాలను తన కన్నీటితో అభిషేకిస్తాడు. అది అసలైన ప్రవర్తన, నేనా స్థితికి రావడమెప్పుడో. ఈలోగా అంతా వంచనే మిగిలేది.

Deception in previous Janma makes the good people also to deceive us.

"పూర్వం మనం చేసిన మోసమే ఈ జన్మలో మంచి వారు కూడా మనలను మోసం చేసేటట్లు చేస్తుంది" పూర్వం మనం చేసినదే ఇప్పుడు మనకు అనుభవమవుతుంది అని హృదయపూర్వకంగా విశ్వసించి అలానే పరిశుద్ధంగా ప్రవర్తించి నిరంతరం అందరిలో ఆయన్నే దర్శించడం సాధన, అలాంటిది చేయాలని మనం చేసేది తప్పని ఈ పెండ్లి పత్రికలో వ్రాసుకొన్న విషయం ద్వారా పూజ్యపాదులు నన్ను సరిదిద్దడం ఎంత చిత్రమో చూడండి. క్రొత్తవి తగిలించుకోవద్దు. క్రొత్తవి తగిలించు కోవద్దు, అని ఎన్ని మార్లు విసుగు లేకుండా చెప్పేవారో గదా మాష్టరుగారు.

క్రొత్తవి తగిలించుకోవడమంటే ఏమిటో ఎలానో అప్పుడు తెలిసేది కాదు. ఈ కార్డు చిక్కాక తెలుస్తుంది ఎలాగు? ధ్యాస లేకుండా గడిపిన క్షణాలలోని మనో వికారాలు జన్మ పరం పరలును పెంచే తాళ్ళని గుర్తించి విషాన్ని త్యజించినట్లు జాగరూకతతో త్యజించు అన్నారు.

మనకు కీడు చేసిన వ్యక్తి ఎదురు పడగానే అతడుకూడా సాయి రూపమనే ఆలోచన ఒక్క క్షణం నాకు మరుపువచ్చి అతని ఎడల ద్వేషమో, ఏహ్యమో కలిగి తలదించుకొని ప్రక్కకు పోవడం నా పరిస్థితి. ఆ క్షణం సేపు నేను నా హృదయంలో ద్వేష భావంనకు నీరుపోసి పెంచుతున్నాను. అదే క్రొత్తవి తగిలించు కోవడం. మరు జన్మకు ఆ భావానికి తగ్గ ఫలితం రాకుండా అనుభవించకుండా తప్పదు. అదే చెన్నబసప్ప,వీరభద్రప్పల కథ.

అసలు ఆ కీడు చేసిన వాని ద్వారా ఆ కీడు అనుభవించేటప్పుడే నా భావాలు మారాలి. ఇది పూర్వం నేనితనికి చేసినదే ఇప్పుడు నాకు ఇతనినుండి అనుభవ మవుతుంది. ఇతను నిర్దోషి అనే లోతైన భావం ఏర్పడినప్పుడు ఆ పైన ఆ వ్యక్తి కనిపించినప్పుడు ఆ ద్వేషభావం లోపల కలుగదు.


ఒకవేళ పూర్వం మనమతనికి ఏమీ కీడు చేయకున్నానా ఇప్పుడే అతను చేశాడు అనుకుంటాము. అట్లయినా మాత్రం నా భావాలు వక్ర మార్గం పట్టడం సాధనకంకితమైన నాకు తగునా?

నిష్కారణంగా అతను నాకు కీడుచేస్తే ఆ కర్మ అతడు అనుభవిస్తాడు. నేను ఎలా ఉండాలి? అతడు సాయి మాత్రమే అన్న భావం నుండి ప్రక్కకు తొలగకుండా ఉండాగలిగితే అప్పుడు క్రొత్తవి తగిలించుకోకుండా ఉండగలుగుతానన్నమాట.

ఇంత ఆలోచనా స్రవంతిని నాలో జాగృతం చేసి నా హృదయంలోని ఒక బండరాతిని పీకి పారేసే ప్రయత్నానికి నాంది పలికారన్నమాట మాష్టరు గారు ఆ కార్డు ద్వారా. అదే బోధనా దక్షత. ఒక రోజున్నారు, వినగలితే రాలి పడే ప్రతి పండుటాకు ఒక సందేశం ఇస్తుంది అని. వినగలిగితే, వినడం వేరు విని అర్థం చేసుకోవడం వినిన ఆ అర్థాన్ని హృదయగతం చేసుకోవడం, హృదయగతమైన అర్థాన్ని ఆచరించడం, ఇన్ని మలుపులు ఉన్నాయి. అలాంటి మలుపులన్నీ దాటించి నన్ను పూలబాటన నడిపించమని, శ్రీ మాష్టరుగారి పాద పద్మములకు సాష్టాంగ పడుతున్నాను. పూజ్య పాదులవారి జీవిత చరిత్ర వెలువడబోతుంది. వారా గ్రంథమునుండి ఎనలేని బోధలు చేయనున్నారు. ఆ బోధలను ఆచరించి తరించేటట్లు చేయమని ఆ పెన్నిధిని కన్నీటితో కలవరిద్దాం.

నమస్కారములతో
మీ
పె.సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## కష్టమని వెరవక మన భాద్యతలు నిర్వహించడం ఎలానో ఎంత ముఖ్యమూ తెలుపుతున్నారు:

Om

Dear Sir !

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మిమ్ము వెన్నంటి కాపాడాలని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

మా గురువుగారు పూజ్యశ్రీ ఆచార్య భరద్వాజ గారు, వీరిని ప్రపంచమంతా ఎరిగిన వారే. మా ఇంట్లోని ఈతి భాదలు వారికి చెప్పుకుంటే వారనే వారు - పూజలో "త్వమేవ మాతాచపితా త్వమేవ త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ, త్వమేవ సర్వం మమదేవ దేవ" అని మనం ఎన్ని మార్లు పూజ చేస్తే అన్ని మార్లు చెపుతాము. కానీ శ్లోకం అర్థం ఆచరించము - ఆ శ్లోకం ఏమి చెబుతుంది, నీవే నాతల్లివి, తండ్రివి, నీవే నాబంధువులు, స్నేహితులు భార్యాబిడ్డలు సర్వులూ సర్వము నీవే. మరి ఆయన పటాన్ని శ్రద్ధగా పూజిస్తాము, నైవేద్యం పెడతాము. మన భార్యా బిడ్డలు, బంధు మిత్రులు, మాతా పితరుల రూపాలలో ఆయన మన ఎదురుగా ఉంటే వాళ్ళంతా ఆ పరమాత్మయేనని గుర్తించి శ్రద్ధా భక్తులతో సేవించము గదా! మరి మనకు వారి కృప ఎలా కలుగుతుంది అని చెప్పేవారు.

గృహస్తుగా మనం మన భాద్యతలు చక్కగా నెరవేర్చాలి - భర్త అంటే భరించు వాడు అని అర్థం - భార్యా బిడ్డలు, తల్లీ దండ్రులను భరించు వాడు అని గదా అర్థం. ఇష్టం, అయిష్టం లేకుండా జీవించడమే భగవంతునుకు అమిత ప్రీతి కల్గించే పూజ. ఈ ఇష్టం, అయిష్టం ఎందుకు కలుగుతున్నాయి? ఆశవల్ల కల్గుతున్నాయి. ఆశ అంటే కోటీశ్వరుడు కావాలనే కోరిక గదా అనుకోబాకండి. ఇది ఇలా ఉంటే బాగుంటుంది అని ఆశించడమే ఆశ. అది అలా జరుగకుంటే నిరాశ.

భగవంతుడు మనలను ఎలా ఉంచితే అలా ఉండడం నేర్చుకుని అలా ఉంటుంటే భగవంతునకు ఎంతో ప్రీతి కల్గుతుంటుంది. భర్తగా మనం మన భాద్యత నిర్వహించాలి. ఇది ఇట్లాగే జరగాలి అని అనుకోవడం తప్పు. జీవుల ప్రారబ్దం అనుసరించి అవి ప్రాప్తిస్తాయి. అంతేగానీ మనం కేవలం అష్టోత్తరం చదివినంత మాత్రాన మనం కోరినట్లు అంతా భగవంతుడు జరుపుతాడా? గనుక ఇది ఇట్లా జరిగితే మంచిది, బాగుంటుంది. అనే పద్ధతి విరమించి భగవంతుడు మనకు ప్రసాదించిన దానిని శక్తి వంచన లేకుండా పనిచేసి భగవంతుని మెప్పించడమే ఆశ లేకుండా పోవడమంటే, "ఆశపోతే అంతా పోతుందయ్యా" అన్నారు, శ్రీ వెంకయ్య స్వామి వారు.

నేను బి.యస్.సి చదివాక ఉద్యోగం రాలేదు. రైలు కట్టమీద గ్యాంగ్ పని చేస్తానని పోతే అదీ రాలేదు. అనేక ప్రయత్నాలు చేశాను, అనేక చోట్ల వీలు కాలేదు. కత్తి తీసుకొని కట్టెలు కొట్టుకొచ్చేవాడిని. కనీసం నెలకు 50/- కట్టెలు ఇంట్లోకి కావాలి. ఆ యాభై రూపాయలు మాతల్లీ గారికి మిగిలించిన వాడినౌతానని తలచాను. నేను తినే అన్నానికి కొంత న్యాయం చేకూర్చగలనని తలచి తొమ్మిది నెలలు అలా కఠోరంగా కట్టెలు కొట్టాను. ఆ తర్వాత భగవంతుడు నేననుకొన్న పనులు కాకుండా అన్‌ట్రయిన్డ్ టీచరు పని ఇచ్చారు. నెలకు వంద రూపాయలకు ఆ పని చేశాను. కష్టమే ఆ పని. ఆ జీతం - వాళ్ళిచ్చేది అంతే. భగవంతుడిచ్చిన దాంతో సంతోషించి పిల్లలకు బాగా చదువు చెప్పాలి అనేదే ధ్యేయమైంది ఎందుకు? భగవంతుడిచ్చిన పని ఆయన మెచ్చుకొనేటట్లు చేయాలి అని నా భావన.

చివరకు అదే స్థిరమైంది. ఇతర జిల్లాకు వెళ్ళి పని చేశాను. భగవంతుడు ఎలా తిప్పితే అలా. ఆశపోవాలి అంటే ఇష్టం అయిష్టం పోవాలి. అంటే ఇది ఇలా జరిగితే బాగుండునని అనే కోరిక పోయి భగవంతునకు మన గుర్రాల పగ్గాలు వప్పగిస్తే ఆయన ఎలా తోలితే అలా పోవాలి. కుటుంబం భరించడం ముఖ్యం. అలా చేస్తుంటే, త్వమేవ మాతాచ అన్న శ్లోకం ఆచరించిన వాళ్ళము అవుతాము. అంతేగానీ డాక్టరు వ్రాసిన మందు తినకుండా ఆ మందు చీటీ వళ్లె వేస్తుంటే జబ్బు తగ్గదు కదా? ఇంకా పెరుగుతుంది. ఎన్నో జన్మల ఋణాను బంధం వలన మన భార్య పిల్లలు బంధు మిత్రులు ఏర్పడ్డారు. వారి వారి ఋణం వారికి చెల్లించాలి, భార్య భర్తలు కలిసి సంసారమనే బండి లాగాలి. అంతేగానీ ఈ ఇసుక రోడ్డున లాగడం నాకిష్టం లేదంటే బండి నడవదు. రెండెద్దులు లాగవలసిన బండి ఒక్క ఎద్దు ఎలా లాగుతుంది? ఎలా కదులుతుంది? కష్టమైనా సరే భగవంతు డిచ్చిన కృషి చేయాలి.

మనకంటే అంగ వైకల్యమున్న వారు ఎందరు లేరు వారి సంగతేమిటి? మనకు భగవంతుడు తెలివితేటలూ, అన్నీ అవయవాలూ, శక్తి, ప్రసాదించాడు. మన పరిధిలో ఏదైన కృషి చేస్తే భగవంతుడు సంతోషిస్తాడు, ఆశీర్వదిస్తాడు. అంతేగాని మన పారాయణ, అష్టోత్తరాలతో సంతృష్టుడు కానేకాడు. మన విద్యుక్త ధర్మం మాని పారాయణ అష్టోత్తరాలు చేస్తుంటే భగవంతుడు సంతృప్తుడయ్యేటట్లుయితే ఆయనకూడా ఒక రాజకీయ నాయకుడౌతాడు. భగవంతుడు కాడు. మన కృషి ద్వారా భార్యా, బిడ్డలు, తల్లిదండ్రుల రూపములలో నున్న భగవంతుని సేవిస్తున్నాము అనే భావన ప్రధానంగా ఉండాలి. ఆచార్య భరద్వాజగారికి లెక్చరర్ ఉద్యోగం పోయింది. రోజుకు ఐదు గంటల పనికి ఆరువేలు వచ్చేవి. అది పోయాక రోజుకు 15 గంటలు పనిచేసి రెండువేలు సంపాదించే వాడు. భగవంతుడు ఏమిచ్చేస్తే అదే సంతోషంగా స్వీకరించాడు. గనుకనే భగవంతునకు ప్రీతిపాత్రుడయ్యాడు.

మీరు పారాయణ పూజచే 0000000000 సహించి ఎంతటి స్వల్పమని తలచబడే పని అయినా చేస్తుండాలి. ఒకరిద్దరుతో మొదలు పెట్టి ప్రవేటు చెప్పవచ్చు లేన దూరంగా ఎక్కడైనా స్కూలులో, కాన్వెంటు స్కూలులో కష్టమైనా చేయాలి. అలా కాకుంటే మరొక పని మీకు తోచినది, ఇష్టమైనది, అలాచేస్తుంటే దైవం కరుణిస్తాడు.


భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారు మిమ్ములను మీ కుటుంబాన్ని ఆశీర్వదించవలెనని మరొకసారి ప్రార్థిస్తున్నాను.

బిడ్డలను సత్ పౌరులుగా తీర్చిదిద్దే కృషి మనం చేయాలి. మనకృషితోనే వారు వివేకానందులంతటి వారౌతారని కాదు, మనకు భగవంతుడు ఇచ్చిన పని సక్రమంగా నిర్వర్తించిన వారమయ్యేందుకే.

శ్రీ స్వామివారి కృప సదా మీకు కలుగవలెనని ప్రార్థిస్తూ,<br>
మీ<br>
పె.సుబ్బరామయ్య



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**<u>కష్టాలను –వానికి తరచు కారణములయ్యే కోరికలను గురు స్మరణ లో ఎలా కరిగించి తృప్తి పొందాలో చెబుతున్నారు:</u>**

అమ్మా! మానవుని దు:ఖమునకు కారణమేవి. అన్ని మతాలు, బౌద్ధ, జైన, ముస్లిం, క్రీస్తు, హిందూ మతాలు ఏమి చెపుతున్నాయి. సాయి ఏమి చెప్పారు.

సర్వదు:ఖాలకూ మూలం కోరికే, దానిని మీరు ఎంత చంపితే అంత శాంతి, సుఖము అనుభవిస్తారు. అయ్యో కోరికే లేకుంటే ఇక బ్రతకడం దండగ అనిఅనుకోకండి. సాయి చరిత్ర, గురుచరిత్ర చదివాక గంటల తరబడి యోచించండి. అలాంటి తీవ్రమైన యోచన కూడా పారాయణకంటే గొప్పదే.

గురువును తెలుసుకోవాలి, ఎందుకొచ్చినట్లు, పిడకలేరు కోడానికా?

శ్వాస వాయువులో మట్టి మట్టిలో కలిసాక నీవు చేయగల్గిందేముంది, అన్నారు సాయి. గనుక మనం బ్రతికి ఉండగానే ఏమి చేయాలి? కోరకలనుండి బయట పడడమే మనం చేయదగ్గ, చేయవలసిన పని. అది సాగనప్పుడు ఎన్ని పనులు చేసినా దు:ఖం వెంటాడుతూనే ఉంటుంది. పనులు అంటే సాధనలు అని భావం.

భయము ఆందోళన మనలో ఉన్నాయంటే దానికి కారణం మనలో సాయి పైగల అవిశ్వాసమే కారణమంటారు మాష్టారు. ఆయన మనలను కనిపెట్టి చూస్తున్నాడు. మన కష్టాలన్నీ మన ఉజ్వల భవిష్యత్తుకే అనే గుర్తుంటే ఇక భయము ఆందోళన రావు. అలాంటి ఎరుకతో, గుర్తుతో సాయిని గట్టిగా ఒక్క క్షణం వదలకుండా పట్టుకోవాలంటే మన పుణ్యం చాలా గొప్పదిగా ఉండాలి అంటారు గీతలో గాని సాయిగాని. ఈ పుణ్యం పెంచుకోవాలంటే ఏ జీవికి ఉపకారం చేసినా పుణ్యమే. ఏ జీవికి అపకారం చేసినా పాపమే అంటారు వేమన గారు. ఏదో జీవులకు ఉపకారం చేసేది చేస్తూనే ఉన్నాము. ఆ జీవి రూపంలో సాయియే ఉన్నారన్న తీవ్ర ఎరుకతో చేస్తే అనంతమైన పుణ్యం వస్తుంది. అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోయ్యా అన్నారు శ్రీ స్వామి వారు. ఏ ప్రాణిని ఆదరించినా నన్నే ఆదరించినట్లన్నారు సాయి. అంతకంటే గూడా త్రికరణసుద్ధిగల నామజపం గొప్ప పుణ్య కార్యం. మీ కష్టాలను తలుచుకొని బాధపడే దానికంటే వాటినే ఆధరంగా చేసుకొని బాబాను స్మరించి ఈ ఊబిలో నుండి బయట పడే తీవ్ర ప్రయత్నం చేయండి. మీరు మీ బిడ్డలకు చక్కని సంస్కారాలు అలవాట్లు నేర్పించే ప్రయత్నం చేయండి. ఆస్తిపాస్తులు ఇవ్వలేక పోతున్నామనే చింత పూర్తిగా వదలండి. మనం ఇచ్చినవి వారికి సంతృప్తినిస్తాయా? మానవుడిచ్చింది నిలివదు భగవంతు డిచ్చింది తరుగదు. అన్న సాయి మాట మరువకండి.

**<u>మనకు స్వామి ఇచ్చిన అనుభవాలను స్మరిస్తూ కష్టాలను లెక్క చేయక సంతోషంగా స్వామి సేవ చేస్తే స్వామికి ఎంత సంతృప్తిగా ఉంటుంది ? సార్ మాటల్లో, ఆచరణలో :</u>**


గొలగమూడి

19-11-2005

డియర్ సాయి! పూజ్య లక్ష్మక్క గారు!

మీ లెటర్ చేరింది. అమ్మా ఆ మహనీయుని మాట జవ దాటకుండా ఆచరించే ప్రయత్నం చేశాక ఇక భయానికి తావులేదు. ఆయన మనతో ఉన్నాడు. గొలగమూడి లో మాత్రమే కాదు అనేది గట్టిగా నమ్మండి. ఏది నిజం మరలా మరలా చదవండి. ఢిల్లీ, అమెరికా, కాశి దగ్గర రైల్లో చేసిన ప్రార్థనలు మన్నిస్తూ ఉన్నాడంటే వారి అక్కడున్నట్లు. అరవింద్ అమ్మగారిని రైలు ప్రమాదం నుండి తప్పించాలంటే ఆ ఒక్క అనుభవం చాలు మనల్ని ఉద్ధరించేందుకు. సాయి ఒక పరీక్ష తప్పిన ఆ ప్రొఫెసర్ వచ్చి అడ్మిన్ అన్నారంటే ఆయన కృప తెలుస్తుంది. మనం ఇంకా భయపడడం అర్థరహితము. నిర్మలంగా పారాయణ, నామస్మరణతో ధాన్యం ఏరి అగ్ని గుండానికి సమర్పించడం, ఎంతో సంతోషంగా చేస్తుంటే ఆ మహనీయుడు మన ప్రవర్తనకు ఎంత సంతోషిస్తాడు కదా. ఆయనకు నేనేమీ చేయను. అందరికీ లెటర్లో వ్రాయడం, పుస్తకాలు పంపడం, కొత్త పుస్తకాలు తయారు చేయడం. నాకు ఇబ్బందులు రావాలని ఉంటే వస్తుంటాయి. వాటిని లెక్క చేయను. సర్వ సమర్దుడయిన ఆయన ఉండగా ఇంక భయమెందుకు. చక్కగా తినడం బలం తెచ్చుకుని ఆయన సేవచేయడం. ఇంద్ర చేయమని తినకుంటే ఆయన సేవ చేయలేము.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ స్వామివారు వారి ఆశీస్సులతో  పెసల సుబ్బరామయ్య

Golagamudi

25-10-2005

Dear Sai!

నీవు జాబు వ్రాయలేదని అనుకుంటావని వ్రాస్తున్నాను. బొత్తిగా టైం లేదు. ఈ వర్షాలు వద్దంటే కురుస్తున్నాయి. ముళ్ళు గుచ్చుకొని కాళ్లకు కట్టు. సాయి మస్టార్ నిలయములో డ్యూటీ. What do you mean by negligency of duty? అన్న శ్రీ స్వామి వారి ఆజ్ఞ మనకు కూడా వర్తిస్తుంది. వార్ ఆదేశించిన దివ్య మార్గాన్ని ఆచరించి వారికి ఆనందం కలిగిస్తే సృష్టికర్త ఆనందం కలిగించిన వారమవుతామని నేను నమ్ముతున్నాను. కనుక మందిరంలో పూజా పోతే ఏ బాగాలేదు సంతోషంగా ఉండడమే మన ప్రయత్నం. సర్వం వారే సమకూరుస్తారు.

నీవు కూడా అలానే టెన్షన్ లేకుండా వారు నడిపినట్లు పోతుండు. నాలుక మీద కన్నేసి ఉండు. ఇంద్రియనిగ్రహం లేనిదే స్వామి కృప పొందలేము.

శ్రీ స్వామివారు వారి ఆశీస్సులతో  పెసల సుబ్బరామయ్య

గొలగమూడి

19-08-05

Dear Sai!


లెటరు రాయలేకుండా ఉన్నాను. నిన్న ఈరోజు పూర్తి రెస్టు. అసలు కదల లేకున్నాను. Dust allergy. శేషగిరి రావు కుమారుడు సామాను తీసుకుపోతుంటే అవి చూపిస్తూ కొంతసేపు అక్కడ ఉన్నాను. రేపైనా వ్రాస్తాను లేదో తెలియదు.

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా మీకు ఉండాలని ప్రార్థిస్తూ

మీ  పెసల సుబ్బరామయ్య

**సార్ సందేశం : అసలు బాబాను నీవు పట్టుకున్నావని అనుకుంటున్నావు గాని (అది వట్టిదే !) పట్టుకోవడమంటే హారతులు, సత్ సంగాలు మాత్రమేనా ? కష్టాల లో మనసు బాధ పడకుండా  ఈ కష్టాల ద్వారా మన గత కర్మలు కడిగేస్తునారు అని తలచి నిశ్చింతగా ఉండటమే ! సర్వస్య శరణాగతి చేసి మనసులో బాధ లేకుండా ఉండటం నేర్చుకోండి. కష్టాలలో ను, సుఖాలలోను సములై సర్వత్రా భగవంతుణ్ణి చూడాలనే భగవత్ గీతాది గ్రంధాలన్నీ చెప్పేది.**



శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


om

27-?-05

Dear Sai!



मेघदूत पोस्ट कार्ड
MEGHDOOT POST CARD
भारत INDIA

సర్వశిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి
పిల్లలు వుండవలసిన సరియైన చోటు - బడి
డి.పి.ఇ.పి. & ఎస్.ఎస్.ఎ. - నెల్లూరు

Chi G.R.K. Sai Subrahmanyam
Q. No. 3/14
I.I.T. campus
Madras avenue
पिन PIN 521
(इस लाइन के नीचे न तो लिखें और न ही मुद्रित करें Do not write or print below this line)
CHENNAI



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యుగ్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ సరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ చాంవల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టే కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య
శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర